క్లుప్తంగా

ముగిసిన బండలాగుడు పోటీలు



పెంట్లవెల్లి: పట్టణంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంతరాష్ట్ర బండలాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పల్లె నాగరాజు బహుమతుల దాతగా పోటీలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం సీనియర్ విభాగంలో 6 జతల ఎద్దు పాల్గొన్నాయి. ఈ పోటీలను టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, స్టేట్‌కోఆపరేటీవ్ కన్జ్యూమర్ పెడరేషన్ చైర్మన్ కట్టు తిమ్మప్ప చేతులమీదుగా ప్రారంభించారు. గద్వాల జిల్లా కొత్తూరుకు చెందిన గురునాథ్‌రావుకు మొదటి బహుమతి రూ.50వేలు అందజేశారు. ఽ ఎంపీటీసీ మాజీ సభ్యుడు పల్లె నాగరాజు, విండో చైర్మన్ విజయరామారావు, మహమ్మద్, వెంకటస్వామి, శేకర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల



నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆ సంఘం గౌరవాధ్యక్షుడు దేశ్యానాయక్, అధ్యక్ష కార్యదర్శులు అశోక్, శంకర్ నాయక్‌లు విడుదల చేశారు. మహాసభలకు జాతీయ నాయకుడు డాక్టర్ బాబురావు, ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచూ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్, దశరథం, తారాసింగ్, లక్‌పతి పాల్గొన్నారు.

శాస్త్రీయ సాంకేతిక విద్యపై కళాప్రదర్శన



కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని నార్లాపూర్, లచ్చనాయక్ తండా, చెంచుగూడెంలలో గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో శాస్త్రీయ సాంకేతిక విద్యపై కళాప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వీకే కోఆర్డినేటర్ తిరుపాలు మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో నార్లాపూర్ సర్పంచ్ చిట్టెమ్మ, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కల్వకుర్తిరూరల్: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీపీ మనోహర తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటాపూర్, తోటపల్లిలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వారు పరిశీలించారు. ఎల్లికట్టలో హరితహారంలో నాటిన మొక్కలకు నీరు అందించారు.

పనులు పూర్తవ్వాలి

తాడూరు: మండల కేంద్రంలో ఎంజేఆర్ ట్రస్టు అధినేత స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు యార రమేశ్, శ్రీనివాసులు, ప్రసాద్, కటికె నరేందర్, కురుమూర్తి, మహేందర్ తదితరులు పరిశీలించారు. పీఆర్‌ఏఈ ఉపేందర్‌రెడ్డి నిర్మాణ పనులపై పలు సూచనలు, సలహాలు అందించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

వెల్దండ: మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంతిరెడ్డిపల్లిలో శుక్రవారం సర్పంచ్ కాలే లక్ష్మమ్మ సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో గ్రామానికి రూ.5లక్షల నిధులను మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనసూయ, నాయకులు వెంకటేష్, కొర్లకంటిరెడ్డి, శేఖర్, రవికుమార్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వెల్దండ: మండల పరిధిలోని పెద్దాపూర్‌కి చెందిన బెల్లె హరీష్‌యాదవ్ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామస్వామిగౌడ్, వెంకటరెడ్డి, చిందం కృష్ణయ్య, మల్లేష్, అంజన్‌కుమార్, యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

వీధి వ్యాపారులకు అండగా ఉంటాం

కల్వకుర్తిరూరల్: వీధివ్యాపారులకు అండగా ఉంటామని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కార్యాలయ ఆవరణలో 8 మంది వీధి వ్యాపారులకు మంజూరైన రుణాల చెక్కుల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాములు నాయక్, సీఈఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన విద్యను అందించాలి

కలెక్టర్ ఉదయ్‌కుమార్



ఎమ్మార్సీ పాఠశాలలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

వెల్దండ: చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మన ఊరు–మన బడి కార్యక్రమంలో పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు సక్రమంగా వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు. తొలిమెట్టు కార్యక్రమంలో విద్యాబోధన, విద్యార్థుల సామర్థ్యం, చదవడం, రాయడం, గుణింతాలు తదితర వాటిని విద్యార్థుల చదివించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి కృత్యాధార పద్ధతిలో బోధించే విధంగా చూడాలన్నారు. తరగతి గదిలోని విద్యార్థుల ఫలితాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించి వారి భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన తయారీలో నాణ్యతగా చేపట్టాలన్నారు. అనంతరం ఎల్‌ఎఫ్ఎల్ రికార్డులు, తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్ నాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మోహన్‌లాల్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు షీటీంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం బృందం

బిజినేపల్లి: విద్యా సంస్థలు, పని ప్రదేశాల్లో మహిళలు వేధింపులకు గురైతే షీటీంలను సంప్రదించాలని షీ టీం సభ్యుడు జి.వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కాయిన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు నిర్భయంగా ముందుకొచ్చి వేధింపుల నుంచి బయటపడాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. వేధింపులకు గురయితే 8712657676 లేదా 100 నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అవంతి, ఇన్‌చార్జ్ హెచ్ఎం సురేష్‌బాబు, బ్లూ కోర్ట్ పీసీ సర్వంచాలు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై దృష్టి సారించండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగార్జునరెడ్డి

లింగాల: తక్కువ నీటితో అధిక లాభం సమకూర్చే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో యాసంగిలో వేరుశనగ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేశారని తెలిపారు. చిరుధాన్యాల పంటల సాగుపై శ్రద్ధ చూపడం ఎంతో అవసరమని అన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో చిరు ధాన్యాలకు ఎంతో డిమాండ్ ఉందని అన్నారు. మినుములు, పెసర్లు, ఆర్కలు, సజ్జలు, రాగులు ఇతర రకాల ఆరుతడి పంటలను సాగు చేయడం ఎంతో లాభదాయకమన్నారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనిధి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌శర్మ

తాడూరు: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకే టీపీయూఎస్ నిరంతరం పనిచేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. శ్రీధర్‌శర్మ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల విద్యా సంస్థలను సందర్శించారు. యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎం.కుర్మయ్య, రామకృష్ణ, వహీద్‌ఖాన్, చిన్నయ్య, రమాదేవి, బాలరాజు పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. శుక్రవారం కొల్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.శంకర్, చంద్రశేఖర్, నాయకులు మహేష్, మధు, కుర్మన్నఅలీ, రబ్బానీపాషా, రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌లు కోరారు. శుక్రవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెంది రాజారెడ్డి, శేఖర్, నాయకులు నరేందర్‌రెడ్డి, గాలిరెడ్డి, కృష్ణప్రసాద్ తదితరులున్నారు.

రీజియన్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయండి

కల్వకుర్తిరూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించే రీజియన్ సమావేశాన్ని విజయవంతం చేయాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ బావన్న వెంకటేశ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని లయన్స్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యఅతిథిగా ఎస్పీ మనోహర్, అడిషనల్ కలెక్టర్ మనోలాల్, జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్, జిల్లా గవర్నర్ రెడ్డి, హనుమానాయక్, కోటేశ్వర్‌రావు హాజరవుతారన్నారు. సమావేశంలో మాజీ గవర్నర్ వెన్న కిషన్ రెడ్డి, పాష తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినతి

అచ్చంపేట: పట్టణానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆర్డీఓ పాండునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు, మధు, హరీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు

లింగాల: మండల పరిధిలోని చెన్నంపల్లి ప్రాథమికోన్నత, ఎర్రమెంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దాత మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ ఆట వస్తువులతో పాటు పలక, బలపాలు, బొమ్మల పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి పొందాలంటే ఆట పాటలు కూడా ఎంతో అవసరమని అన్నారు. అలాగే చిన్నారులకు ఇష్టమైన క్యారం బోర్డ్, రింగ్ బాల్స్, స్కిప్పింగ్ తాడు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

లింగాల: ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చదివించాలని సింగిల్ విండో చైర్మన్ హన్మంతరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. మండల పరిధిలోని అంబటిపల్లిలో గురువారం రాత్రి గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత బృందం ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్వీకే ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ తిరుపాల్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడూరు: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 28న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా నాయకులు అశోక్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను పంచాయతీ కార్మికులతో విడుదల చేశారు. కార్యక్రమంలో కార్మికులు సుబ్బయ్య, బాలయ్య, జంగయ్య, బాలమ్మ, బాలీశ్వరమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

28న వేలం పాట

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా పరిధిలోని అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ అగ్నిమాపక కేంద్రాలలో పాతవస్తువులను ఈనెల 28న ఉదయం 11.30 వేలం వేయనున్నట్లు అగ్నిమాపకశాఖ అధికారి కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటను జిల్లా కేంద్రంలోని అగ్నిమాపకశాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాలి

మన్ననూర్: పీఎం కిసాన్ ఈ కేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని ఏఈఓ సీతారాం తెలిపారు. శుక్రవారం మన్ననూర్‌లోని రైతు వేదిక భవనంలో సర్పంచ్ నేనావత్ శ్రీరాం చేతుల మీదుగా రైతుబంధు సూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దిరాజు, శ్రీనివాసులు, రైతుబంధు సభ్యులు రవిందర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, ఖాసిముల్లా, రవి, కృష్ణయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

పెంట్లవెల్లి: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభుత్వం అందజేసిన న్యూట్రిషన్ కిట్లను డాక్టర్ చంద్రశేఖర్ గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు.

రుణాల చెల్లింపుపై రైతులకు అవగాహన

లింగాల: తీసుకున్న అప్పులు చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని డీసీసీబీ అచ్చంపేట బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ మోహన్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని అంబటిపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో అప్పులు తీసుకుని, జిల్లపల్లి గ్రామంలో రికవరీలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి ఎల్లయ్య, సీఈఓ పాండు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి

అచ్చంపేట రూరల్: భూములు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మన్నెవారిపల్లికి చెందిన రైతులు కోరారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మన్నెవారిపల్లి, మార్లపాడుతండా, కేశ్వతండాకు చెందిన నక్కలగండి డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు బాధితులు తమగోడును వెలిబుచ్చారు.

వేరుశనగ రైతుల ఆందోళన

అచ్చంపేట రూరల్: స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం రైతులు వేరుశనగ పంట తీసుకురాగా క్వింటాకు రూ. 100లు తగ్గడంతో రైతులు ఆందోళనకు దిగారు. బుధవారం అచ్చంపేట మార్కెట్‌కు 3,904 క్వింటాళ్ల వేరుశనగ పంట రాగా, శుక్రవారం ఒక్కసారిగా 6,081 క్వింటాళ్ల పంట వచ్చింది. శుక్రవారం గరిష్ట ధర రూ.7,886 ఉండటంతో రైతులు ఆందోళనకు దిగారు. ఈ విషయమై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీధర్‌ను ఫోన్‌లో వివరణ కోరగా ధర తగ్గిన విషయం వాస్తవమేనని, ఇబ్బందులు కల్గకుండా చూస్తామని తెలిపారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి



ధరణి రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ హనుమానాయక్

ఆర్డీఓ హనుమానాయక్

పెద్దకొత్తపల్లి: ధరణి రైతుల భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ హనుమానాయక్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతుల పెండింగ్ ధరణి సమస్యలను తహసీల్దార్ గ్రామాలలో సమావేశాలు నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను గ్రామాల వారిగా విభజన చేసుకుని ఆయా గ్రామాలలో రైతులతో రెవెన్యూ సమావేశాలు నిర్వహించి అక్కడికక్కడే భూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులు, విద్యార్థుల సర్టిఫికెట్లను పెండింగ్‌లో ఉంచొద్దన్నారు.

గుండాలలో అమ్మవారికి అభిషేకం



గుండాల దేవాలయంలో పూజలు చేస్తున్న చైర్మన్ మధుసూదనరావు

వెల్దండ: మండల పరిధిలోని గుండాలలోని శ్రీ అంబా పరమేశ్వరి దేవికి దేవాలయంలో శుక్రవారం ఆలయ చైర్మన్ మధుసూదనరావు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేకంగా 18 విశేష మంగళ ద్రవ్యాలతో అభిషేకం, విశేష అలంకరణ, భక్తులచే అమ్మవారికి లలితాసహస్రనామంచే కుంకుమార్చన, విశేషన రాజసలు, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు చేపట్టారు. దక్షిణకాశీగా ప్రసిద్ధికెక్కిన కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అంబా రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటారు. కార్యక్రమంలో సర్పంచ్ మైసయ్య, ఈసీ ప్రసాద్, కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ, సురేశ్‌శర్మ, నరహరిశర్మ, వీరేశశర్మ, సంతోష్‌శర్మ, తదితరులు ఉన్నారు.

'ఎస్ఐని సస్పెండ్ చేయాలి'

నాగర్‌కర్నూల్‌రూరల్: కోడేరు మండల సీపీఎం కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహపై అసభ్యకరంగా ప్రవర్తించి అవమానించిన ఎస్ఐ నరేందర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని నాగులపల్లి దళిత భూసమస్య కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే సొంత పనుల ఉంటే రావాలని, ప్రజా సమస్యలు మీకెందుకని అసభ్యంగా మాట్లాడారని విమర్శించారు. సీపీఎం నాయకుల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం పోలీసులకు తగదని, వెంటనే ఎస్ఐని సస్పెండ్ చేయాలని హెచ్చరించారు. పర్వతాలు, శ్రీనివాసులు, దేశ్యానాయక్ పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని నిరసన

దోమలపెంట: విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ జెన్కో ఎస్‌ఈటీసీ హెచ్ఈఎస్ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగులు ధర్నా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి నాయకులు ఆమ్రాబాద్ మండలం శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం, ఈగలపెంట సీఈ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనిల్ కుమార్, లవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం 2022లో పీఆర్సీ అమలు చేస్తామని ఇప్పటి వరకు కూడా అమలుచేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సునీల్ యాదయ్య, భిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలి

అచ్చంపేట రూరల్: పట్టణంలోని పాత బస్టాండ్ మల్లంకుంట సమీపంలో మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణానికి కావాల్సిన అనుమతులు, ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రధాన కూడలిలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బయటకు వెళ్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోగానే ఒక్కసారిగా జాతీయ గీతాలాపన ప్రారంభమైంది. ఆయన ఒక్కసారిగా కిందకు దిగి జాతీయ వందనం చేశారు. ఆదే వాహనంలో ఉన్న అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, కౌన్సిలర్లు అంతటి శివ, రమేష్‌రావు, రంగాపూర్ సర్పంచ్ లోక్యానాయక్ వాహనాలు దిగి వెంటనే సెల్యూట్ చేసి జాతీయ గీతాలాపన ఆలపించారు.

తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలి



వినతిపత్రం ఇస్తున్న గిరిజన నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కొల్లాపూర్ మండల పరిధిలోని గేమ్యానాయక్ తండా, తెల్లబల్లుగు తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ మోతీలాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామపరిధిలోని గేమ్యానాయక్ తండాను గ్రామపంచాయతీగా గుర్తించాలన్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గతంలో తండాను గ్రామపంచాయతీగా గుర్తించలేదని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, సీపీఎం నాయకులు గేమ్యానాయక్, భాస్కర్ నాయక్, దశరథం, లక్‌పతినాయక్, సలీం, బాలపీర, ముంతాజ్, రాజు, కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్

కల్వకుర్తిరూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మనోహర చెన్నకేశవులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఎల్లికట్టలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 18 ఏళ్ల వయస్సు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు శిబిరాలు నిర్వహించి 665 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, ఎంపీడీఓ ఆంజనేయులు, వైద్యాధికారి శ్యాంప్రసాద్‌రెడ్డి, సూపర్వైజర్ యాకోబ్, ఉపసర్పంచ్ నారమ్మ, మాజీ సర్పంచ్ రాకేశ్ పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని ఇంద్రకల్, తుమ్మల సూగూరు గ్రామాల్లో శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు వైద్యాధికారి డాక్టర్ ఐశ్వర్య ఆధ్వర్యంలో కంటి పరీక్షల కేంద్రాలకు వచ్చే వారందరికీ పరీక్షలు నిర్వహించారు.

ఊర్కొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ అఖిలాష్, క్లస్టర్ అధికారి సబరాజ్, సిబ్బంది ప్రసాద్, యుగందర్, మంజుల, పద్మ, తదితరులు ఉన్నారు.

గిరిజన సొసైటీ ఎన్నికలపై అభ్యంతరాలు

మన్ననూర్: గిరిజన సహకార సంస్థ మన్ననూర్ సొసైటీ (కమిటీ) కాలపరిమితి ముగిసినందున సొసైటీకి నూతన కార్యవర్గం ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ కొత్త కార్యవర్గం ఎన్నుకోవడం కోసం ఫిబ్రవరి 7వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ఈ క్రమంలో సొసైటీలో అర్హులైన 331 మంది సభ్యుల జాబితాను తయారు చేసి జీసీసీ ఎస్ లిమిటెడ్ పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ఉంచారు. జీసీఎంఎస్ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీలోగా రాత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. సొసైటీలోని సభ్యుల సలహాలు, సూచనలు, ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం సొసైటీ ఎన్నికలకు తేదీని నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కొల్లాపూర్: పట్టణంలోని అయ్యప్ప మందిరం ప్రాంగణంలో ఆకుతోట చంద్రశేఖర్, శేషమ్మ దంపతులు నూతనంగా ప్రతిష్ఠించిన 28 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ముగిశాయి. శుక్రవారం ఉదయం ప్రతిష్ఠాపన మహోత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి విజయమ్మ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, చందనం శ్రీనివాసులు తదితరులున్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ



గొర్రెలకు నట్టల నివారణ మందు వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి జీవీ రమేష్

తాడూరు: పశువైద్య శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు సీజనల్‌గా వ్యాపించే వ్యాధుల నివారణ కోసం గ్రామాలలో చేపట్టే శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జీవీ రమేష్ కోరారు. శుక్రవారం మండలంలోని ఇంద్రకల్‌లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. గ్రామంలో 3,670 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సమ్మద్‌పాషా, సర్పంచ్ రమణ, పశువైద్యాధికారి డాక్టర్ రాజేశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఎంపీటీసీ సరిత, రైతులు కృష్ణమోహన్ రావు, కుర్వ నాయక్, రాజు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: గొర్రెలు, మేకల వ్యాధుల భారిన పడకుండా సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి మధు అన్నారు. మండలంలోని ముష్టిపల్లి, మర్రికల్, చంద్రకల్, సంజీవాపూర్‌లలో గొర్రెలు, మేకలకు శుక్రవారం నట్టల నివారణ మందును పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గొర్రెలు 3,894, మేకలు 1,090 నట్టల నివారణ మందును పంపిణీ చేశారు.

వెల్దండ: సీజనల్ వ్యాధులపై గొర్రెలు, మేకల పెంపకందారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్య అధికారి శ్యాంసుందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతేపల్లి, నిలోనితండా, అల్లంతొటబావితండా, గుండాల గ్రామాలలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను తాగించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాదిత్య వెంకటమ్మ, కుమార్, మంగ్లి, మైసయ్య, ఎంపీటీసీ చిట్టెలమ్మ రామ్‌నాయక్ మొగులయ్య, సాయిబాబా, బాలు ఉన్నారు.